క్లుప్తంగా

పంటనష్టపోయిన రైతుల జాబితా ప్రచురణ

నకరికల్లు: అకాలవర్షానికి, ఈదురుగాలులకు పంటనష్టం వాటిల్లిన రైతుల వివరాలు రైతుభ రోసా కేంద్రాల్లో ప్రచురించనున్నట్లు మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు శుక్రవారం తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండ లంలోని పలుగ్రామాల్లో 620 హెక్టార్లలో మొక్కజొన్న పంట నష్టం వాటిల్లినట్లు గుర్తిం చామన్నారు. ఏప్రిల్ 1వతేదీ నుంచి 3వతేదీ వరకు పంటనష్టపోయిన రైతుల వివరాల జాబితాను సచివాలయాల్లోను, రైతుభరోసా కేంద్రాల్లోను ప్రచురిస్తామన్నారు. సామాజికత నిఖీ నిమిత్తం ప్రదర్శించిన జాబితాలో అభ్యం తరాలను రైతులు తమ దృష్టికి తీసుకురా వచ్చని తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అచ్చంపేట : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2023–24 విద్యాసంవత్సరా నికి 6, ఇంటర్ తరగతుల ప్రవేశానికి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో వి.రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. అదేవిధంగా 7,8,9 ఖాళీగా ఉన్న సీట్లను భర్తీచేసేందుకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు లను ఏప్రిల్ 20లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు స్థానిక కేజీబీవి పాఠశాలలో సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

విద్యార్థుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

పెదకూరపాడు: ఈతకు వెళ్లి అమరావతి కృష్ణన దిలో పడి మృతి చెందిన 75 త్యాళ్ళూరు గ్రామానికి చెందిన కేసర మల్లిఖార్జునరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి మృతదేహాలకు ఎమ్మెల్యే నం బూరు శంకరరావు క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి సందర్శించి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదా ర్చారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు జరగడం ఏంతో బాధకరమని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. అనంతరం లింగం గుంట్ల,75 త్యాళ్ళూరు అనారోగ్యంతో ఉన్న వారిని పరామర్శించారు.

పౌష్టికాహారంపై అవగాహన



బెల్లంకొండ: పోషకాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ మాచాయపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ వనజ తెలిపారు. శుక్రవారం మండలంలోని మన్నెసు ల్తాన్‌పాలెం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గర్భి ణులు, బాలింతలకు పోషకాహారంపై అవగ హణ కల్పించారు. ఆకుకూరలు, చిరుధా న్యాలు, బాలమృతం ప్రాముఖ్యతను వివరిం చారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది, అం గన్‌వాడీ సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారం వెంకటనరసమ్మ, కార్యదర్శి నరేంద్ర, ఏఏ న్‌ఎం జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు బుజ్జి, కుమారి, ఎన్ విజయలక్ష్మి, జీఎంఎస్కే రిహానా, కిరణ్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

బెల్లంకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అన్ని వర్గాల మెప్పు పొం దుతుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నం బూరు శంకరరావు అన్నారు. శుక్రవారం మం డలంలోని వన్నాయపాలెం గ్రామానికి చెం దిన 15 కుటుంబాలకు చెందిన 30 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. క్రోసూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు లక్కిపోగు నాగేశ్వరరావు, కుమారి, వెంకట స్వామి, నాగమణి, స్వామి, నాగరాణి, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, దీనయ్య, లక్ష్మీ, కావ్య, కొమ్మవరపు కోటేశ్వరరావు, దుగ్గి మోషే కుటంబాలకు చెందిన వారు పార్టీలో చేరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్‌రెడ్డి చేపడుతున్న పథకాలు, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శంకర రావు చేస్తున్న కృషికి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎం పీపీ చెన్నపురెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ మేకల త్రివేణి, నాయకులు మేకల సోమయ్య, గమిడి కోటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

సత్తెనపల్లి: మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యం లో సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామగ్రిలో భాగంగా ప్యాడ్, స్కేలు, పెన్ను, పెన్సిల్, జామెంట్రీ బాక్స్ 50 మంది విద్యార్థుకు పం పిణీ చేశారు. కార్యక్రమంలో మాగులూరి ఫౌం డేషన్ బాధ్యులు కృష్ణారావు, కిరణ్ కుంచనప ల్లి కొండవీటి ప్రసాద్, బండారుపల్లి సిద్దయ్య, లక్ష్మీనారాయణ, ఎమ్. చక్రధరరావు, ఎమ్.శ్రీ హరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్తయ్య, పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వం మళ్లీ రావాలి

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- కష్టకాలంలోనూ అండగా ఉన్న జగన్ మళ్లీరావాలి
- చంద్రబాబుకు ఏం చేశాడని ఓట్లు వేయాలి
- వైఎస్సార్ చేయూత మూడో విడుత రూ.93.58కోట్లు పంపిణీ



వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పాడుపు సంఘ సభ్యులు

అచ్చంపేట: కరోనా కష్టకాలంలోనూ ఏ ఒక్క పథ కాన్ని ఆపకుండా ప్రజలకు అండగా ఉండి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమచేసి ఆదుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రావాలి.. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన జగన్ మళ్లీ సీఎం అయితేనే ఉన్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగు తాయి... చంద్రబాబు సీఎం అయితే ఉన్న సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయి... బ్యాంకు ఖాతాల్లో జమయ్యే నగదు మొత్తం ఆగిపోతాయి..అంటూ స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచిం చారు. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో శుక్రవారం జరి గిన వైఎస్సార్ ఆసర మూడో విడుత పంపిణీ కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. అచ్చంపేట మండ లంలో మూడో విడతగా 976 గ్రూపులకు, 9760మంది అక్కచెల్లెమ్మలకు రూ.6.44 కోట్లు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు.

నియోజకవర్గ పరిధిలో....

నియోజకవర్గంలో 4032 మందికి రూ.93.58 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు.

నియోజకవర్గంలో రూ.2వేల కోట్లు సంక్షేమ అభివృద్ధి పనులు

పెదకూరపాడు నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో సంక్షేమం రూపంలో రూ.1400కోట్లు, అభివృద్ధి రూపంలో రూ.600కోట్లు, మొత్తం రూ.2వేల కోట్ల పనులు చేసినట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. రూ.72 కోట్లుతో పాఠశాలలను అభివృ ద్ధి చేసినట్లు చెప్పారు. గ్రామ గ్రామానా సచివా లయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు నిర్మించానన్నారు. అమరావతి, పెదకూరపాడు, దొడ్లేరు, అచ్చంపేట, మాదిపాడులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి పక్కా రొడ్లు వేయించానన్నారు. ఇవన్నీ అభివృద్ధి పనులు కాదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కపాఠశాల భవనాన్ని అయినా నిర్మించారా, ఒక్క రోడ్డు అయినా వేశారా అని ప్రశ్నించారు.

చంద్రబాబు ఏం చేశాడని మళ్లీ నమ్ముతారు...

చంద్రబాబుకు 5 సంవత్సరాలు అవకాశమిస్తే ఒక్క హామీనైనా నెరవేర్చాడా అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రశ్నించారు. ఏం చేశాడని నమ్ముతార న్నారు. రైతు మొత్తం బకాయి మాఫీ అన్నారు. ఆత రువాత రూ.1.50లక్షలు అన్నాడు, అదీచేతకాక నాలుగు విడుతలు అన్నాడు. అదైనా చేశాడాఅని ప్రశ్నించారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మల బకాయిలు రద్దు చేస్తానన్నాడు.. చేశాడా.. అని ప్రశ్నించారు. అబద్దాలు హామీలతో వచ్చే బాబు బృందానికి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.

మళ్లీ అవకాశమివ్వండి...

తనకు మళ్లీ అవకాశం కల్పిస్తే పెదకూరపాడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్య్ శంకరరావు తెలిపారు. ముఖ్యంగా పులిచింతల ప్రాజెక్టు నుంచి సాగునీటి కాలువలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తాన న్నారు. చిన్న తరహా పరిశ్రమలను నిర్మించి యువ తకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఏప్రిల్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టన్ను సీఎం జగన్ఏప్రిల్‌లో సీఎం జగన్ మోహన్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభిం చేందుకు శంకుస్థాపనలు చేసేందుకు పెదకూర పాడు నియోజకవర్గానికి రానున్నట్లు ఎమ్మెల్యే శంక రరావు తెలిపారు. క్రోసూరులో నిర్మించిన పాలటి క్నిక్ కళాశాలను ప్రారంభిస్తారని, రూ.70కోట్లతో మాదిపాడు వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి, రూ.150కోట్లతో అమరావతి నుంచి బెల్లంకొండ వరకు ట్రిబుల్‌లైన్ రోడ్డు నిర్మాణానికి సీఎం శంకు స్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. ముందుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాడుపు సం ఘ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్ రెడ్డి, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, వైఎ స్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఉప ఎంపీపీ గంగసాని బాబు, సర్పంచ్ కంబాల వీరబాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, పీఏసీపీ మాజీ చైర్మన్ తుమ్మా చిన్నపరెడ్డి, లీడ్‌క్యాప్ డైరెక్టర్ ఎక్కిరాల మురళి, మాజీ సర్పంచ్ టీవీఎస్ మల్లిఖార్జునరావు, ఎఎంసీ మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, బీసీ నాయకులు సాతర్ల శ్రీనివాస రావు, బీరువాల జాని, ఉప సర్పంచ్ జాని, తహసీ ల్దార్ పద్మారాణి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు, వెలుగు ఏపీయం సలీం, వివిధ గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయ కులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సచివాలయాల కన్వీనర్లతో సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరుశంకరరావు

క్రోసూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర భవిషత్తు ముడిపడి ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని కటకం వారి కల్యాణ మండపంలో శుక్రవారం పెదకూరపాడు నియోజకవర్గ సచివా లయ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. జగనన్నే మా భవి షత్తు కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లకు దిశాని ర్దేశం చేశారు. నాలుగేళ్ల పాలనలో అవినీతికి తావులేని పాలన జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. గత ఎన్నికల్లో రావాలి జగన్ కావాలి జగన్ అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లామన్నారు. ఈ సారి జగ నన్నే మా భవిషత్తు నినాదంతో ముందుకు వెళ్దామ న్నారు. జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సచివాలయ కన్వీ నర్లు , గృహసారధలు వెళ్లాలని పిలుపు నిచ్చారు. నాలుగేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అం దించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి వివరిం చాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి 5 వ తేదీ వరకు సచి వాలయ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయ న్నారు. ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జగనన్నే మా భవిషత్తు కార్యక్రమంలో భాగంగా సచివాలయకన్వీ న్వర్లు, గృహసారధులు, వలంటీర్లు కలిసి నియోజక వర్గంలోని ప్రతి ఇంటినీ సందర్శించాలన్నారు. కార్య క్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పైలా సోమినాయుడు, సచివాలయ కన్వీనర్ సయ్యద్ అబ్దుల్ రహీం, ఏఎంసీ చైర్మన్ ఈదాసాంబిరెడ్డి, బెల్లంకొండ ఎంపీపీ పద్మావెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ పి.కోటయ్య, గార్లపాటిదాసు, భవిరిసెట్టి హనుమం తరావు, కోట హరిబాబు, అచ్చంపేట జెడ్పీటీసీ విజయ్ ప్రతాప్‌రెడ్డి, ఐదు మండలాల సచివా లయ కన్వీనర్లు, గృహసారధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంచికి మద్దతివ్వండి

అచ్చంపేట: హామీలన్నీ నెరవేర్చాం.. అందరికి మం చిచేశాం..మద్దతివ్వండి.. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తేనే అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అచ్చంపే టలో శుక్రవారం రాత్రి సచివాలయం 1,2 లలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి గత మూడున్నరే ళ్లలో జరిగిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిం చారు. ప్రభుత్వ కరపత్రాలను పంపిణీ చేశారు. సం క్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా అని తెలుసుకున్నారు. పెన్షన్ వస్తుందా..ఎంత వస్తోంది అంటూ అవ్వలను, తాతలను ఆప్యాయంగా పలుకరించారు. జగన్‌మోహనరెడ్డి చెప్పిన విధంగా 2024, జనవరి నుంచి రూ.3000 ఇస్తామని చెప్పారు. ఇల్లు నిర్మించుకుంటానంటే వెంటనే మం జూరు చేయిస్తానని చెప్పారు. కొంత మంది పెన్షన్ రావడంలేదని చెప్పడంతో వలంటీరును పిలిచి ఎం దుకు రావడంలేదో అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి రాకపోతే దానికి వలంటీర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పార్టీలకు అతీతం గా సంక్షేమ పథకాలను అందచేస్తామని చెప్పారు. మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా త్వరలో దోసపాటి చెరువులో 30 ఎకరాలు కేటాయించి కృ ష్ణానది నుంచి కృష్ణాజలాలతో చెరువు నింపి, ఇం టింటికి మంచినీళ్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో అంతర్గత రహదారులకు అం చనాలు తయారు చేసి పంపాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మెయిన్‌రోడ్డుపై ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంద ని, ఆక్రమణలు తొలగించి, రోడ్డును వెడల్పు చేయాలని పలువురు కోరారు.

ఇంటింటికీ సంక్షేమ ప్రచారం



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన నాయకులు

సత్తెనపల్లి: గత నాలుగేళ్లుగా ఈ ప్రభుత్వం అందిం చిన సంక్షేమాన్ని సమర్థవంతంగా ఇంటింటికీ తీసు కెళ్లేందుకు గృహసారథులు, సచివాలయాల కన్వీ నర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణం లోని వైఎస్సార్ సీపీ నాయోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పై నియోజకవర్గ స్థాయి సచివాలయాల కన్వీనర్ల సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు ప్రతి సచి వాలయం పరిధిలో గృహసారథులు, కన్వీనర్లతో ఈ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. అనంత రం 8 తేదీ నుంచి 14వ తేదీ వరకు ఇంటింటి సర్వే కార్యక్రమం పై పూర్తిస్థాయిలో జరుగు తుందన్నారు. సమయాను కూలంగా ఆయా గ్రామాల్లో తాను కూడా పాల్గొని ప్రజలతో మమేకమవుతానన్నారు. ప్రభుత్వం పార దర్శకంగా అందిస్తున్న అమ్మబడి, వసతి దీవెన, నాడు–నేడు, సచివాలయాల వ్యవస్థ, అనేక ప్రతిష్టా త్మకమైన కార్యక్రమాలు, సంక్షేమపథకాలు, సాహసోపేతమైన నిర్ణయాలను ప్రజలకు వివరించి వారి మనసులు గెలవాలని సూచించారు. ప్రతి గృ హానికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై సమాచారాన్ని తీసు కొని వారి సెల్ ఫోనుకు, గోడకు జగనన్నే మా భవి ష్యత్తు అనే స్టిక్కర్ ను అంటించాలన్నారు. సమావే శంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరా న్, రమావత్‌కోటేశ్వరావు నాయక్, నకరికల్లు జెడ్పీ టీసీ సభ్యుడు జూనెబోయిన హరీష్, మండల కన్వీ నర్లు రాయపాటి పురుషోత్తమరావు(సత్తెనపల్లి రూర ల్), భవనం రాఘవరెడ్డి(నకరికల్లు), ఎంజెఆర్.లిం గారెడ్డి, ఎస్‌కే.మౌలాలి,నక్క శ్రీనివాసరావు, నాయకులు బాసు లింగారెడ్డి, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్ళం విజయభా స్కర్ రెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సచివాలయాల కన్వీనర్ల మండల జెసీఎస్ ఇన్‌చార్జ్లు కొణతం స్వాతి, రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, పులిబండ్ల అశోక్, మేడం ప్రవీణ్ రెడ్డి, దొంతు వెంకటరెడ్డి, చిలుకా జయపాల్, నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

నేడు ఏఎమ్‌సీలో శనగలు కొనుగోలు కేంద్రం ప్రారంభం

సత్తెనపల్లి: ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యం లో ప్రభుత్వ కనీస మద్దతు ధర్మపై శనగలు కొనుగోలు చేసేందుకు పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సత్తెన పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెం డెం బాబురావు తెలిపారు. శుక్రవారం నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన శనగలకు ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.5,335 అందిస్తుం దన్నారు. మద్దతు ధర్మపై పంట విక్రయించుకో వడానికి ఏ రైతు కూడా తమ రైతు భరోసా కేం ద్రం పరిధి దాటి వెళ్లకుండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి మాత్రమే మద్దతు ధరతో శనగలు కొనుగోలు చేయబడ తాయని, చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు కలిగిన పంట ఉత్పత్తు లను మాత్రమే మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో పది రోజుల్లో పులే నగదు చెల్లింపులు చేయడం జరుగుతుం దన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాం బాబు శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భిస్తారన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, రైతులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈతకెళ్లి మృతిచెందితే నేను బాధ్యుడ్ని ఎలా అవుతాను

అచ్చంపేట: అమరావతి కృష్ణానదిలో పెద కూరపాడు మండలం, తాళ్లూరు గ్రామానికి చెందిన ఇరువు కుర్రాళ్లు ఈతకు వెళ్లి ఈత రాక నదిలో మునిగి చనిపోతే నేను ఎలా బాధ్యుడ్ని అవుతానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రశ్నించారు. స్థానిక పీహెచ్‌సీ వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేనే బాధ్యుడ్ని అంటూ టీడీపీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకుల ఇసుక దాహానికి 28 మంది యువకులు మృతి చెం దితే సిగ్గులేకుండా మాట్లాడం విడ్డూరంగా ఉం దన్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతుం దంటూ టీడీపీ నాయకులు ఆరోపణ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనికి సంబం ధించి తాను బహిరంగ చర్చకు సిద్ధమ్మని, టీడీపీ నాయకులు దమ్ము, ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

దివ్వెలకు కిరాణా మర్చంట్స్ సత్కారం



సత్కారం అందుకుంటున్న దివ్వెల శ్రీనివాసరావు

సత్తెనపల్లి: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కల్యాణ మండపంలో ది సత్తెనపల్లి కిరాణా మర్చంట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో పట్టణం లో దాతల దాతృత్వముతో పలు సేవా కార్యక్రమాలు చేయటమే కాక భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 502 వ రోజు పూర్తి చేసిన సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావును శుక్రవారం ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పోట్టి రాజేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపార వర్గానికి అండదండలు అందించే పది మందిలో దివ్వెల ఒకరు గా ఉండటం గర్వకార ణమన్నారు. ముందుగా పూల మాలలు, దుశ్శాలువాతో సత్కారించారు. ప్రధాన కార్యదర్శి పోట్టి మురళీ, కోశాధికారి శిఖాకొలను సుబ్రమణ్యం, ఉపా ధ్యక్షులు కురివేళ్ళ సత్య నారాయణ, సంయుక్త కార్యదర్శులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాల తొలగింపు

- రూ. 3 కోట్ల గడప గడపకు నిధులతో వార్డుల్లో సమగ్ర అభివృద్ధి
- ఈద్గా చుట్టూ ప్రహరీకి రూ.62 లక్షల నిధులు మంజూరు
- వ్యర్థపు నీటి శుద్ధి కేంద్రం భూమి కొనుగోలుకు రూ.8.88 కోట్లతో ప్రతిపాదనలు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశం



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన చైర్‌పర్సన్ లక్ష్మీ తులసీ

సత్తెనపల్లి: ఏన్నో ఏళ్లుగా పట్టణంలోని నరసరా వుపేట రోడ్‌లో ఎకరంలో, హిందు శ్మశాన వాటిక పక్కన ఉన్న 2.25 ఎకరాల డంపింగ్ యార్డుల్లోని వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగింపు చేపడుతు న్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాం బాబు అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లం చర్ల లక్ష్మీతులసీ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశాల్లో ఆయన ఎక్స్ అఫీషియో హోదాలో పాల్గొని మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి పేరుకు పొయిన వ్యర్థాలను ఎలా పడితే అలా తొలగించకుడదని, ఆయా ప్రాంతాలు వ్యర్థాలతో అభివృద్ధికి దూరంగా దుర్గంధం వెదజల్లుతున్నాయన్నారు. రెండు మూడు నెలల్లో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుం దని, ఇందుకు సంబంధించిన టెండర్లను కూడా ఆహ్వానించా మన్నారు. డంపింగ్ యార్డులు నిర్వహించిన స్థల ప్రాంతాలలో 12,13 యేళ్ల వరకు ఎలాంటి నిర్మణాలు చేపట్టకూడదని నిబంధనలు ఉన్నందున ఖాళీ చేసిన అనంతరం పెన్సింగ్ వేయిం చి స్థలాలను ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుంటామ న్నారు. స్వచ్ఛంద్ర–స్వచ్ఛ భారత్‌లో భాగంగా వ్యర్థపు, మురుగు నీటిని శుద్ధిచేసి తిరిగి ప్రధాన నీటివనరుల్లోకి వదిలేలా సీవ్రేజ్ ట్రీట్‌మెం ట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను రైల్వేగేట్ సమీపంలో ఏర్పాటు చేయనున్నామ న్నారు. ఇందుకుగాను నాలుగు ఎకరాల భూమి కొనుగోలుకు రూ. 8.88 కోట్లు, ప్లాంట్ నిర్మాణానికి సూమారు రూ.2 కోట్లు నిధులు అవసరమవుతాయని, ఈ మేరకు ప్రభు త్వానికి నివేదిక అందించామన్నారు. ఈద్గా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 62 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి భవనానికి ఎదురుగా ఉన్న మసీదుకు నూతన భవన నిర్మాణానికి అనుకూలంగా ఆ స్థలాన్ని వారికే కేటాయించేలా ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లా మని, క్యాబినెట్ నుంచి సానుకూలంగా నిర్ణయం వచ్చే అవకాశం ఉందన్నారు. పట్టణంలో 31 వార్డు లలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పూర్తి చేశామని, ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షల చొప్పున 15 సచివాలయాలకు రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యా యన్నారు. ఈ నిధులతో గడప గడపకు మన ప్రభుత్వం చేపట్టిన సమయంలో ఏ పనులు గుర్తించామో వాటికే కేటా యించి ఆ సమస్యలను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. కాంట్రాక్టర్ల సమస్య ఉందని అలవాటు పడిన వారు తప్ప కొత్త వారు రారన్నారు. పారదర్శకంగా పనులు జరగాలని, పనుల వివరాల టెండర్లను ప్రత్రికల ద్వారా తెలి యచేయడం జరుగుతుందన్నారు.

కౌన్సిలర్లు ప్రస్తావించిన సమస్యలు...

- 6వ వార్డ్ కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లా డుతూ ర్యాటిఫికేషన్ ప్రస్తావించే రేట్లకు క్షేత్రస్థా యిలో ఉన్న రేట్లకు చాలా వ్యత్యాసం ఉంటుంద న్నారు. మున్సిపాలిటీకి ఆదాయంతో పాటు పేరు వచ్చేలా చేపడితే బాగుంటుందన్నారు కమిషనర్ కొలిమి షమ్మి స్పందిస్తూ నిబంధనల మేరకు ఎస్ ఎస్ఆర్ రేట్లు అమలు చేస్తున్నామన్నారు.
- 7వ వార్డు కౌన్సిలర్ రంగిసెట్టి సుమన్ మాట్లాడుతూ లెగసీ వేస్టను ప్రాసెస్ చేయు మిషినరికి అవసరమగు 125 కెవిఏ జనరేటర్‌ను అద్దె ప్రాతిపదికన మూడు సెలలకు సరఫరా చేయు పనికి రూ 4.95 లక్షలతో ర్యాటిఫికేషన్ చేశారని, దీనికి బదులు అశోకా లయ్‌లాండ్ కంపెనీ టాపెండ్ కొత్త జనరేటర్ ను రూ.7.50 లక్షలతో కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. మంత్రి అంబటి స్పందిస్తూ అశోక్ లేలాండ్ కంపెనీల జనరేటర్ ధరలను పరి శీలించి అవకాశం ఉంటే కొత్తది కొనుగోలుకు సూచించారు.
- 31వ వార్డు కౌన్సిలర్ తురకా మేరీ గ్రేస్ మాట్లాడుతూ పనులు ర్యాటిఫికేషన్ చేస్తున్నారు గాని ఆ మేరకు వేగంగా పనులు జరగడం లేదన్నారు. అలాంటప్పుడు కౌన్సిలర్లతో చర్చించి ఆమోదం తీసుకోవాలన్నారు. మంచినీటి సరఫరా అంతరాయం లో అదే రోజు పత్రిక ప్రకటన ఇస్తు న్నారని, కొన్ని రోజులు ముందుగా ప్రకటన ఇస్తే పట్టణ ప్రజలు ముందస్తు జాగ్రత్త పడతారని సూచించారు.
- 8వవార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి ప్రమీల మాట్లా డుతూ తమ వార్డులో ఉన్న గ్రంథాలయాన్ని తిరిగి ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు.
- 20వ వార్డు కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మి మాట్లాడుతూ కాల్వలు శుభ్రం చేయించాలని, సీపీఎం కార్యా లయం వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని చెప్పారు. మంచినీటి అంతరాయం సమ యంలో ట్యాంకర్ ద్వారా సరఫరా చేయాలని గతం లో ఏఈ దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ సరఫరా చేయలేదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ మాట్లాడుతూ రంజాన్ మాసంను పురస్కరించుకొని ఈద్గాల వద్ద షామియానాలు, మంచినీటి సరఫరా చేపట్టాలని కోరారు. అత్యవ సర, సాధారణ సమావేశాలలోని అంశాలను ఏకగ్రీ వంగా ఆమోదించారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

కందులవారిపాలెంలో సందడి చేసిన సినిమా షూటింగ్



సత్తెనపల్లి: విశ్వ జాగృతి మూవీస్ బ్యానర్ పై నూత నంగా నిర్మిస్తున్న రెండు అక్షరాల ప్రేమ సినిమా మొదటి షెడ్యూల్లో భాగంగా సత్తెనపల్లి మండలం కందుల వారి పాలెం లో శుక్రవారం జరిగిన షూటిం గు సందడి చేసింది. మర్రి పానిరెడ్డి అప్పమ్మ వారి ప్రాంగణంలో షూటింగ్ నిర్వహించారు. ఈ చిత్రం లో ప్రతి నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమం డలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వల్లెం లక్ష్మీచెన్నకేశవ ప్రతి నాయకుడిగా శివారెడ్డి పాత్రలో నటించారు.

చాగంటివారిపాలెంలో సామూహిక శ్రీమంతం



ఆర్బీకేలో సామూహిక శ్రీమంతంలో పాల్గొన్న సీడీపీఓ శ్రీలత, ఏసీడీపీఓ సంతోషికుమారి

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): గర్భిణుకు, బాలిం తలకు పౌష్టికాహారలోపాన్ని అధిగమించేందుకు గాను ప్రభుత్వం అంగన్‌వాడీకేంద్రాల ద్వారా పౌష్టి కాహారాన్ని అందిస్తోందని ఐసీడీఎస్ సత్తెనపల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీలత చెప్పారు. మండలంలోని చాగంటివారిపాలెం ఆర్బీకేలోని సమావేశ మందిరం లో పోషణ్ పక్వాడలో భాగంగా మండలస్థాయి అవ గాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్ర మంలో పాల్గొన్న సీడీపీఓ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రం ద్వారా గర్భిణుకు, బాలింతలకు ఆరు రకాల పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. వీటితో పాటుగా గుడ్లు, పాలు అందించడం జరుగుతుంద న్నారు. చిరుధాన్యాలతో తయారు చేసే పోషకా హారం తయారీ పై అవగాహన కల్పించారు. పోష కాహారంతో తయారు చేసిన పిండివంటలను ప్రదర్శించి బాలింతలకు అందించారు. గర్భిణుకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్ర మంలో మాజీ వైస్‌ఎంపీపీ ఎమ్‌జెఎమ్‌రామలింగా రెడ్డి, సత్తెనపల్లి ఏసీడీపీఓ సంతోషికుమారి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ రూపవతి, సత్తె నపల్లి, రాజుపాలెం సూపర్‌వైజర్లు జీవనజ్యోతి, అనంతలక్ష్మి, రమాదేవి, ప్రసన్నరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శన



విజేతలకు బహుమతి అందజేస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైద్యులు ధనుంజయరెడ్డి

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): జిల్లా పశుగణాభి వృద్ధిసంస్థ ఆధ్వర్యంలో చాగంటివారిపాలెం గ్రామం లో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పశుగ ణాభివృద్ధి సంస్థ వైద్యులు కె.ధనుంజయరెడ్డి మాట్లా డుతూ పశుపోషకులు లేగదూడల పెంపకంలో జాగ్ర త్తలు పాటించాలన్నారు. పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, లింగనిర్ధారిత వీర్యం, పశువులలో పిం డమార్పిడి గురించి అవగాహన కల్పించారు.